

ప్లాటుఫారం ప్రయాణికులతో కిట కిట లాడుతున్నది. ఆనాడు ప్యాసింజరు రెండు గంటలు లేటు. కొంతమంది తమ పెట్టెలమీదా, మరికొంతమంది తమ బెడ్డింగులమీదా కూర్చుని బాతాఖానీ కొడుతున్నారు. కొందరు హడావుడిగా అటూ, యిటూ తిరుగుతున్నారు. కొంతమంది యువకులు ఒకరిమీద మరియొకరు చేతు లానించుకొని ధూమపానం చేస్తూ ఆడపిల్ల లున్నవైపు క్రీగంటితో చూస్తూ ప్లాటుఫారంమీద ఆ చివరనుంచీ యీ చివరకు తాపీగా నడుస్తున్నారు. కొంతమంది పెద్దమనుషులు ఇండియా—పాకిస్తాన్ వివాదాన్ని గురించి చర్చించుకుంటున్నారు. మరికొంతమంది ప్రభుత్వమువారు విధించిన క్రొత్త పన్నులు గురించి వాదించుకుంటున్నారు.

"అమ్మాయ్! ఆ మరచెంబులో మంచి నీళ్ళు పట్టుకురా" అంటూ ఒకామె తన కుమార్తెకు పని పురమాయిస్తున్నది.

"ఏమిట్రా! వెధవ గోల. కాస్సేపు వూరుకోరు గదా" గోలచేస్తూ అటూ యిటూ పరుగెత్తుతున్న తన పిల్లలను అదుపులో పెట్టాలని ప్రయత్నిస్తూ అంటున్న దొక యిల్లాలు.

మధ్య, మధ్యా "బిళ్ళలు, బిస్కట్లు" అంటూ అమ్ముకుపోయేవారూ, "బాబూ దారి" అంటూ డ్రింక్సు ట్రాలీ త్రోసుకుపోయేవాడు, "కిల్లీ, సిగరెట్, బీడీ" అంటూ మరి యొకడూ, మొత్తం మీద ప్లాటుఫారం అంతా కోలాహలంగా వున్నది.

హిగిన్‌బాథమ్సు దగ్గర యిరవైమంది దాకా నిల్చుని వున్నారు అక్కడ తెరచిపెట్టిన పుస్తకాలను వగికిస్తూ. ఆ యిరవై మందిలో ఒకడు శంకరయ్య కాదు, కాదు, శంకర్. శంకర్ అసలు పేరు శంకరయ్య. "అయ్య" అనేది తీసేసి "శంకర్" అని ఆధునికంగా పేరు మార్చుకున్నాడు. వయస్సు 30 సంవత్సరా లుండవచ్చు. ఇంటర్మీడియేటు దాకా చదివి, అంతటితో చాలించాడు. మనిషి పల్లగా, లావుగా, పొట్టిగా వుంటాడు. రంగు నలుపు అయితే మటుకేం! ఆ మొహం ఎల్ల వేళలయందు స్నో, పౌడరుచే పాలిష్ చెయ్యబడి యుంటుంది. తరచుగా ఒక చేతి రుమాలు ఆ మొహానికి మెరుగులు దిద్దుతూ వుంటుంది. అందువలన శంకర్ మొహం నలుపయినా నిగ, నిగ లాడుతూ ఉంటుంది. క్రాపు నీటుగా పైకి దువ్వబడింది. తెల్లని ధోవతి, [illegible]ని లాల్చీ, తెల్లని పుత్తరీయం, చేతిలో చక్కటి [illegible]కర్ బ్యాగ్, (ఎం. ఎల్. ఎ. లు తమ చంకల్లో వుంచుకుంటారే, ఆ రకం బ్యాగ్ అన్నమాట) కాళ్ళకు లేటెస్ట్ మాడల్ ఆకు చెప్పులు, ఎడంచేతికి ఒక రిస్టువాచీ, (సరే యిది తప్పదుగా ప్రతివాడికీ యీ రోజుల్లో. నిజం మాట్లాడితే యీ రోజుల్లో ఆడవాళ్ళకు నగ లెట్లాగో మగవాళ్ళకు రిస్టువాచి అట్లాంటిది. అది చెడిపోయినా సరే చేతికి అంటిపెట్టుకు వుండాల్సిందే!) యింత అట్టహాసంమీద శంకర్ అందరి దృష్టినీ ఆకర్షించేట్టున్నాడు.

ఇంతలో ప్లాటుఫారంమీది ప్రయాణికులలో సంచలనం గలిగింది. లైసెన్సు కూలీలు సామాన్లు నెత్తికి ఎక్కించుకుంటున్నారు. శంకర్ రైలు ప్రయాణంలో ఎంతో అనుభవం సంపాదించి వున్నాడు గనక రైలు వస్తున్నదని యిట్టే గ్రహించాడు. పర్సులోంచి 7 నయాపైసలు తీసి ఒక ఆంధ్రప్రభ కొని ప్లాటుఫారం మీదకు వచ్చాడు. కాస్సేపట్లో రైలు రానే వచ్చింది స్టేషన్లోకి.

అంతా హడావుడిగా పెట్టెలలోకి జొరపడాలని జూస్తున్నారు. పెట్టెలలోపలనించి జనం దిగలేక పోతున్నారు.

"ఉండండయ్యా! రైలు చాలాసేపు ఆగుతుంది దిగేవారిని దిగనివ్వండి" అంటున్నా డొకాయన రైలు పెట్టెలోంచి క్రిందికి దిగాలని ప్రయత్నిస్తూ.

"ఒసేయ్! అమ్మడూ! లోపల అప్పడాల డబ్బా, ఆవకాయ జాడీ వున్నయి గాని నాకు జాగ్రత్తగా అందియ్యవే" అంటున్న దొకావిడ రొప్పుకుంటూ, పెట్టెలో నున్న తన కుమార్తె నుద్దేశించి.

శంకర్ మంద గమనంతో సెకండ్ క్లాస్ పెట్టె వైపు నడిచాడు. ఎక్కబోయేముందు పెట్టె కిటికీలోనుంచి లోపలికి చూచాడు. ప్రయాణికులు ఎక్కువ మంది లేరు. అవును, ఎట్లా వుంటారు. అది సెకండు క్లాసాయెను! మెల్లగా లోపలి కెళ్ళి కూర్చున్నాడు. అయిదు నిమిషాలు గడిచింది. శంకర్ అయిష్టంలో అటూ యిటూ కదిలాడు. ఆ వాతావరణం బాగుండలేదట్లున్నది. ఆ సెకండు క్లాసు పెట్టె తన ప్రాణానికి ఒక సహారా ఎడారి అనిపించింది. మెల్లగా దిగాడు మరో పెట్టెలో కెళ్దామని. నెమ్మదిగా రైలుపెట్టెల ప్రక్కగా ప్లాటుపారం అంచున నడుస్తున్నాడు.

అప్రయత్నంగా ఒక థర్డుక్లాసు పెట్టె కిటికీ వైపు చూచాడు శంకర్. కళ్ళు "జిగేల్" మన్నయి. ఆ కిటికీ ప్రక్కనే ఒక విద్యుల్లతాంగి కూర్చుని వుంది. తెల్ల వాయిల్ చీర, తెల్ల జాకెట్టు, తలలో నిండా తురిమిన పూలు, పచ్చటి శరీరం, గుండ్రటి మొహం, కాటుక కళ్ళు, రంభలాగున్నది. శంకర్ కాళ్ళు ముందుకు సాగలేదు. "తను ఆ పెట్టెలో ఎక్కితే" అనుకున్నాడు. మళ్ళీ "ఏమిటీ! ఒక అందమయిన ఆడది వున్నదని తను ఆ థర్డుక్లాసు పెట్టెలో ఎక్కడమా! అందులో అంత రద్దీగా వున్నదే" అనుకున్నాడు. "ఏం, ఎక్కితే? మహాత్మా గాంధీ అంతటి మహానుభావుడు ఎప్పుడూ థర్డుక్లాసులో తప్ప ప్రయాణం చేసేవాడు గాదు" అని సమాధాన పడ్డాడు.

ఇంతలో గంట "గణ గణ" మని మ్రోగింది. గార్డు ఆకుపచ్చ జెండా వూపుతున్నాడు. "అరే, నా దగ్గర సెకండు క్లాసు టిక్కెట్టు వుండిపోయిందే. ఎట్లా! యిది వేస్టు అయిపోతుందే. ఆ! మరేం ఫర్వాలేదు. ప్రక్క స్టేషన్లో మార్చుకోవచ్చులే" అనుకుని పెట్టెలో కెక్కడానికి ప్రయత్నించాడు. అబ్బ! ఎంత రద్దీగా వుంది! కడ్డీలు పట్టుకుని పుట్‌బోర్డుమీద వేళ్ళాడుతున్నారు. అందులో పాపం శంకర్‌ది స్థూలమైన శరీరం. భగీరథ ప్రయత్నం మీద లోపలికి త్రోసుకు వెళ్ళగలిగాడు. రైలు మెల్లగా కదిలింది.

అనుకున్న బెంచీ దగ్గరకు వెళ్ళాడు శంకర్. "అదుగో ఆ రమణి, అందాలు చిందించే ఆ మొహం" ఆమె ఏం చేస్తున్నదో చూచాడు. ఆమె దృష్టి బయటి వాతావరణంమీద వుంది.

"అరే! ఆమె కూర్చున్న బెంచీలో అంతా ఆడవాళ్ళనే! అయితే యిక అక్కడ కూర్చునే అవకాశం లేదు. దానికి ఎదురు బెంచీ వున్నదిగా! దీనిమీద కూడ పదిమంది దాకా యిరుక్కొని కూర్చున్నారే! ఎట్లా! యిహ ఆ బెంచీమీద కూడా కూర్చునే ఆస్కారం లేదే" శంకర్ క్రుంగిపోయాడు.

మళ్ళీ అనుకున్నాడు "ఆస్కారం లేకపోవడ మేమిటి! కూర్చుంటే ఆ అమ్మాయికి ఎదురుగావున్న యీ బెంచీమీదే కూర్చోవాలి. లేకపోతే తను వచ్చిన పర్పస్ డిఫీట్ అయిపోతుంది"

మెల్లగా బెంచీ మధ్యకు చేరుకున్నాడు రాబోయే మధుర క్షణాలను తల్చుకుంటూ. అక్కడ కూర్చుని యున్న ముసలాయన నుద్దేశించి "ఏమయ్యోయ్ కొంచెం ప్రక్కకు జరుగు" అన్నాడు. ఆతడు

ప్రక్కనే కూర్చొనియున్న తలగుడ్డ యువకుడు ''యింకెక్కడికైనా వెళ్ళి కూర్చోవయ్యా. యిప్పటికే చాలా యిరుకుగా వున్నది'' అన్నాడు మోటుగా.

''ఇదేమిటి! వీడి కింత తల బిరుసేమిటి! తాను యింతా కష్టపడి వస్తే యిదా ఫలితము. అసలు, నిజానికి వీడిష్టం మేమిటి? అని లోపల అనుకుని ''యింకెక్కడి కెళ్ళమంటావయ్యా? అన్ని చోట్లా యిట్లాగే వున్నది. ఎట్లాగో సర్దుకోవాలి మర్తి, ఏం చేస్తాం'' అన్నాడు ఆ యువకునితో ధైర్యం జేసి.

ముసలాయన మెల్లగా ప్రక్కకు సర్దుకున్నాడు. తలగుడ్డయున్న యువకుడు విసుక్కుంటూ తన పీఠాన్ని కదిలించాడు ఒక ప్రక్కకు. ఆ యిద్దరి మధ్యలో తన శరీరాన్ని అతి కష్టంతో యిరికించాడు శంకర్. ''హమ్మయ్యా! యిప్పటికి తన కోరిక తీరింది'' అనుకుని వుత్తరీయం తీసి తన నెత్తిమీదే వున్న వంకెకు తగిలించి సంచీ ఒళ్ళో పెట్టుకున్నాడు.

సావధానంగా కిటికీ ప్రక్కనున్న లలనా మణిని పరికించాడు. అదుగో తన వంకే చూస్తున్నది. ''అరే! ఆదేమిటి! ఆ అమ్మాయికి మెల్లకళ్ళు. పాపం! అంత అందమయిన అమ్మాయికి మెల్లకళ్ళా! అసలు దేవుడికి న్యాయం లేదు. అయినా కళ్ళు మెల్లయితే మటుకేం? అబ్బ! ఆ తీర్చి దిద్దిన కనుబొమ్మలు, చక్రాల్లాంటి కళ్ళు, గుండ్రటి మొహం, సొట్ట బుగ్గలు, ఆ గులాబీ పెదిమలు, నిజంగా రంభ లాగుంది. అసలు ఆ మెల్ల ఒక లోపమా ఏమిటి! పండు వెన్నెలను వెదజల్లే చందమామకు కూడా వున్న దొక మచ్చ'' అనుకున్నాడు శంకర్. అతని కళ్ళకు ఆ అమ్మాయి ఒక అప్సరసలాగు కన్పించింది. శంకర్ ఆమెతో చూపులు కలిపాడు. వళ్ళు పులకరించింది. ఇంకా తన వంకే జూస్తున్నదే! ''ఏం! ఎందుకు చూడదూ! తన అందానికి మటుకు లోటేమిటి? యథార్థంగా తన అందం తన కేం తెలుస్తుంది!'' అనుకుని ఆనంద పడ్డాడు శంకర్.

ఇంతలో ఆమె దృష్టి మళ్ళీ కిటికీ గుండా బయటికి ప్రసరించింది. శంకర్ కాస్సేపు వోపికతో కూర్చున్నాడు ఆమె చూపుకోసం. లాభం లేకపోయింది. శంకర్ సహనాన్ని కోల్పోతున్నాడు. ఏం! తనవైపు చూస్తే ఏం! అరిగిపోతుందా, కరిగి పోతుందా!'' అనుకుని తోచక ఆంధ్రప్రభ దినపత్రిక తెరిచాడు. ఎదురుగా మొదటి పేజీలో పెద్ద అక్షరాలలో ''బెజవాడలో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ'' అని వున్నది. శంకర్‌కి కొండెక్కినట్లయింది. తన ప్రక్కనవున్న ముసలాయనతో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ గురించి మాట్లాడవచ్చు. అప్పుడయినా ఆ అమ్మాయి దృష్టి ఆకర్షించవచ్చునేమో!

వెంటనే ప్రక్కనున్న ముసలాయన నుద్దేశించి ''ఏమయ్యా! యీ వార్త విన్నావూ! బెజవాడలో క్రొత్తగా ఒక అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ స్థాపించారు'' అని ఆ కిటికీవైపు చూచాడు. సంతోషంతో వుబికి పోయాడు. తను అనుకున్నట్లే ఆ లతాంగి తనవైపే చూస్తున్నది.

''అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ తెరుస్తే ఏమయ్య. దాంట్లో విశేష మేముంది?'' ఆ ముసలాయన ఎదురు ప్రశ్న శంకర్‌ను మళ్లీ ఈ ప్రపంచం లోకి తీసుకువచ్చింది.

''ఓరి, వీడి దుంపతెగా! నే నేదో చెబుతూంటే ఎదురు మాట్లాడుతా డేమిటి'' అని లోలోపల అనుకొని ''బలే వాడివే నువ్వు. పూర్తిగా చెప్పనియ్యి నన్ను. దీంట్లో ఒక విశేష ముంది. ఆడవాళ్ళు కూడా తీరిక సమయాల్లో ఆ ఫ్యాక్టరీలో పనిచేసి డబ్బు సంపాదించవచ్చు'' అన్నాడు ఆయన్ను తృప్తిపరుద్దామని.

''ఆ! ఆడవాళ్ళు సంపాదించాల్సిందే! వేళ కింత ఇ... తలగుడ్డ యు....

''ఆరి వీడి అస్సదియ్యా! వీడి ... యిట్లా వాగుతాడు! ఛీ! ఛీ! యిటువంటి వాళ్ళకి ప్రభుత్వం ప్రజల సుఖంకొరకు చేసే ప్రయత్నాలు ఏం తెలుస్తాయి! నిజంగా ప్రభుత్వం ఎంత కృషి చేస్తున్నదో వీళ్ళకు తెలియదు. చెప్పినా వినిపించుకోరు.'' అని అనుకొని వాళ్ళను మనస్సులో ఏవగించుకున్నాడు.

ఎదురుగా చూచాడు అమ్మాయి వంక. ''అదుగో,





క్రొత్తది!
వినోలియా
రోజ్ టాయిలెట్
పౌడర్

దర
రు 1/-
(స్థానిక పన్నులు అదనము)

★ ఎంతో పట్టువంటి-మెత్తనిది, చాలా సువాసనైనది।
★ సొగసైన ఆరుపలకల డబ్బీలో వున్నది।

గులాబీల సువాసనగల సౌందర్యమునిచ్చు పౌడర్

VRTP. 1-X28 TE



కుఱ్ఱాడు : ముందుగా ఈ విషయం చెప్పండి. మీరు క్రొత్త సబ్ఇన్స్పెక్టరా?

సబ్ఇన్స్పెక్టర్ : అసాధ్యుడల్లే వున్నావే. అసలు మీ నాన్న ఎక్కడరా?

కుఱ్ఱాడు : అందుకే చెప్పమన్నాను. క్రొత్త సబ్ఇన్స్పెక్టరయితే ఇంట్లో లేడని చెప్పమన్నారు.

---

నన్ను చూచి చిరునవ్వు విసరుతున్నది. అబ్బ! శరీరం గగుర్పాటు చెందుతున్నది. నిజంగా అక్కడ వున్న వాళ్ళలో తను చెప్పినది అర్థం చేసుకోగల్గింది ఆ అమ్మాయి ఒక్కతే. తన మాటలు మెచ్చుకున్నట్లుంది. దానికి గుర్తు ఆ తియ్యటి చిరునవ్వే! అబ్బ! ఆ అందమైన పళ్ళ వరుస. నవ్వితే నవరత్నాలు రాల్తాయా అన్నట్లున్నదే!'' అనుకుని మన శంకర్ ఒక నన్నటి చిరునవ్వు విసిరాడు ఆ అమ్మాయివైపు. వళ్ళు తెలియని ఆనందం అనుభవించాడా సమయంలో. అంతకంటె అతనికి కావలసిందేముంది!

అనుకోకుండా తన ప్రక్కనేవున్న తలగుడ్డ యువకుడి వైపు జూచాడు. ''అరే! ఆశ్చర్యం. వీడూ ఆ అమ్మాయి వంక జూచి యికిలిస్తున్నాడేమిటి! వీడి బొంద నవ్వు, వీడూనూ! ఆ అమ్మాయి వీడివైపే చిరునవ్వు విసురుతున్న దనుకుంటున్నాడు కాబోలు. అమాయకపు ముండాకొడుకు. అయినా, యీ పిచ్చి మోహాన్ని జూచి ఆ అమ్మాయి ఎట్లా చిరునవ్వు విసురుతుం దనుకున్నాడు?'' అని అనుకుని వాడిని చూచి నవ్వుకున్నాడు.

ఇంతలో వాడే, ఆ తలగుడ్డ యువకుడు ''హాచ్, హాచ్'' మంటూ పిడుగులు పడ్డట్టుగా రెండు తుమ్ములు తుమ్మాడు. శంకర్ ఉలిక్కిపడ్డాడు. అతడి ముక్కులోంచి, నోట్లోంచి ఒక తుపానువచ్చి ప్రక్కనేవున్న శంకర్ లాల్చీమీద పడింది. ''ఛా, ఛా! ...డు వెధవ తుమ్ములూ, వీడూ'' అనుకొని పెద్దగా ''ఏమిటోయ్, యిది, మొహం మీద తుమ్ముతావు'' అన్నాడు యీసడింపుగా.

''నిన్ను నా ప్రక్కనే వచ్చి యిరుక్కొని కూర్చొమని ఎవరు చెప్పారయ్యా నీకు?'' వెంటనే, తీక్షణంగా బాణంలా వచ్చింది సమాధానం తలగుడ్డ వస్తాదు నుంచి.

''ఓరి, వీడి సమాధానం మండ! యింత తలతిక్కగా మాట్లాడుతా డేమిటి? యింకొక మాట మాట్లాడితే కొట్టేట్టున్నాడే'' అనుకుని ఎందుకయినా మంచిదని వూరుకున్నాడు శంకర్.

కిలకిలమని నవ్వు వినిపించింది శంకర్‌కి. ఎవరా అని చూశాడు. ఇంకెవరు? ఆ అమ్మాయే! పగలబడి నవ్వుతున్నది. ''అవును నవ్వదూ, మరి! ఆ తలగుడ్డవాడి తరహా నవ్వు తెప్పించక ఏంజేస్తుంది మరి?'' అనుకున్నాడు శంకర్.

''బటానీలు, కారపు సెనగలు'' అంటూ అమ్ముకుంటూ వచ్చాడొకడు. శంకర్‌కి నోరూరింది. ''ఛీ'' తాను బటానీలు తింటే ఆ అమ్మాయి నవ్వితే ఏం కావాలి తన బ్రతుకు!'' అనుకుని తన బలమైన కోర్కెను బలవంతంగా చంపుకున్నాడు.

అంతలో వచ్చిందొక గ్రుడ్డి మనిషి పాటలు పాడుకుంటూ. ఆ మనిషికి తోవ చూపుతూ ఒక కుఱ్ఱవాడున్నాడు. ''అయ్యా, ఒక కానీ పడెయ్యండి బాబూ!'' అంటూ దీనంగా అడుగుతున్నది. అంతా పో, పో అన్నారు. శంకర్‌కి మళ్ళీ వచ్చిందొక అపూర్వ అవకాశం. దానకర్ణు డనిపించుకుందా మనుకున్నాడు.

''ఏయ్! యిదుగో యీ అణా తీసుకో'' అని ఆ ఆడమనిషి చేతిలో ఒక అణాబిళ్ళ పడేశాడు. వెంటనే కిటికీవైపు చూశాడు గర్వంగా. ''అదుగో! నా వంకే చూస్తున్నది'' అనుకొని తియ్యగా ఆమెవంక చూడడము సాగించాడు. ఆమె కూడా, ఏమనుకుందో ఏమో తన బొడ్డులోంచి ఒక అర్ధణాకాసు తీసి గ్రుడ్డి మనిషి చేతిలో వుంచింది. ఆ క్షణాన శంకర్ ఆనందం కట్టలు తెంచుకుంది. ''మా యిద్దరి మనస్తత్వాలు ఒకటే. యిక్కడున్న వాళ్ళలో మే మిద్దరమేగా ధర్మం జేసింది.' తన్మయత్వం జెందాడు శంకర్. ''తనువులు వేరైనా, మన మనసొకటేనే'' అన్నట్లుగా ఆ అమ్మాయితో చూపు కలిపి మధుర భావాన్ని వ్యక్తపరిచాడు. కాస్సేపాగి చుట్టూ జూశాడు తన్నెవరయినా చూస్తున్నారేమోనని. ఎవరూ గమనించటం లేదు. ప్రక్కకి చూచాడు తలగుడ్డవైపు ''అరే, యిదేమిటి! యీ తలగుడ్డవాడు తన వంక తీక్షణంగా చూస్తున్నాడు. తనేం జేశాడు వాణ్ణి? నే నేదో ప్రణయ కలాపంలో వుంటే వీడేమిటి మధ్య ''పానకంలో పుడకల్లా! అనుకున్నాడు. మళ్ళీ ఆలోచించాడు ''వీ డేమైనా చుట్టమా ఆ అమ్మాయికి? అందుచేత ఆ అమ్మాయి వంక జూస్తుంటే భరించలేకపోతున్నాడేమో! మరి యిద్దరూ మాట్లాడుకోవటం లేదే. అయినా? తన భ్రమగాని యీ మోటువాడికీ ఆ అమ్మాయికీ చుట్టరిక మేమిటి? అసంభవం. అసలు ఆ అమ్మాయికి సంబంధించిన వాళ్ళెవరూ యిక్కడ లేరు'' అని సంతుష్టి పడ్డాడు.

...లు సాగిపోతున్నది. శంకర్ తన బ్యాగ్ తెరచి ''సినిమా రంగం'' పుస్తకం బయటికి తీశాడు. మెల్లగా పేజీలు తిప్పుతున్నాడు. కాని శంకర్ మనస్సంతా ఆ కిటికీవైపే లాగుతున్నది. తలెత్తి చూచాడు. ఆ అమ్మాయి కుతూహలంగా తన పుస్తకంవైపే చూస్తున్నది. ''అట్లా చూడకపోతే తన్నడగ్గూడదూ పుస్తకం చూసిస్తానని. అయినా ఎట్లా అడుగుతుందిలే, కొత్తవాణ్ణి! స్త్రీకి సిగ్గు సహజమేగా'' అనుకున్నాడు. ''పోనీ, తానే కల్పించుకొని ఆ పుస్తకం ఆమె కిస్తే'' ఆలోచన మెదిలింది శంకర్ బుర్రలో. మళ్ళీ అనుకున్నాడు ''తొందర పడగూడదు'' అని.

పుస్తకం చూడడం పూర్తిజేసి బ్యాగ్‌మీద పెట్టుకున్నాడు. వెంటనే ఆ ప్రక్కనున్న తలగుడ్డవాడు ఆ పుస్తకాన్ని ఒక్క విసురున లాక్కొని బొమ్మలు చూడడం మొదలుపెట్టాడు.

''ఓరి వీణ్ణి తగలెయ్యా! వుత్త మోటు ముండాకొడుకు. బొత్తిగా మేనర్స్ లేవు.'' అని అనుకొని ఏం చేయడానికీ తోచక వాడివైపు కళ్ళప్పగించి చూడటం మొదలుపెట్టాడు శంకర్.

ఆ తలగుడ్డవాడు బొమ్మలన్నీ చూచి పుస్తకం మూయబోతున్నాడో, లేదో, ''ఆ పుస్తకం చూసి యిస్తా''నని వాడితో ఆ కిటికీ ప్రక్కనున్న అమ్మాయి మృదువుగా అంది. వెంటనే అతడు ఆ పుస్తకాన్ని ఆ కలకంఠికి అందించాడు శంకర్ పర్మిషన్ తీసుకోకుండానే.

''ఓరి, వీడి అదృష్టం మండా! అసలు అదేమిటి! ఆ అమ్మాయి తన దగ్గర పుస్తకం వున్నప్పుడు అడక్కుండా వాడి దగ్గర వున్నప్పు డడిగిం దేమిటి?'' బుర్రకు పని కల్పించాడు శంకర్.

''అవున్లే. నేను నాజూగ్గా వున్నాగా. ఆ అమ్మాయీ నాజూగ్గానే వుంది. నన్ను చూట్టానికి సిగ్గు పడుతున్నదాయెను మరి. ఎంత చూపులో పల్కరించుకొన్నా అడగడానికి, అందులో నన్ను అడగడానికి సిగ్గుపడి వుంటుంది. వాడు చూడ్డానికి గబ్బిలాయిలాగా వున్నాడు. అందువలన ఆమె అతణ్ణి అడిగేందుకు సంకోచించలేదు. నిజానికి వాణ్ణి లెక్కజేస్తుందా ఏమిటి?'' తనకు తానే సమాధానం చెప్పుకున్నాడు.

ఆ అమ్మాయి తన మృదువైన చేతులలో ఆ పుస్తకాన్నుంచుకొని పేజీలు తిరగవేస్తున్నది. ''ఒక విధంగా నేనే ఆ అమ్మాయికి పుస్తకం యిచ్చినట్లు. అవును మరి. ఆ పుస్తకం నాదేగా!'' ఆనంద పడ్డాడు శంకర్. మళ్ళీ ఆలోచించడం మొదలుపెట్టాడు శంకర్. ''మళ్ళీ అటువంటి అవకాశం వస్తే! ఆ అమ్మాయి తనను ఒక పుస్తకం అడిగితే! అబ్బ! ఎంత సంతోషంతో పుస్తకం అందిస్తాడు. యింకొక పుస్తకం వున్నది బ్యాగ్‌లో. ఈసారి ఏమయినాసరే నేనే యిస్తాను యీ పుస్తకాన్ని ఆ అమ్మాయికి. అసలు యీసారి ఆ అమ్మాయి పుస్తకంకొరకు అడుగుతుందా? అందులో, తనను అడుగుతుందా? నమ్మకం

(మిగత 62 వ పేజీలో)

# జాగృతి

[16 వ పేజీ తరువాయి]

"ఏం, చెప్పకుండా వెళ్ళాలా?"

"స్వామికి మొక్కుబడి తీర్చాలి. మా పేటలో చాలమంది వెళ్తున్నారు. వారితో కలిసి వెళ్తాను."

సూర్యారావు జవాబు చెప్పలేదు.

"మీకు కష్టంగా వుందా?"

"అట్టే ఏమీ లేదు. ఇక నా కళ్ళులు ఆ కొండ వైపు చూస్తుంటాయి."

"అయితే మీరు రాకూడదా?"

"అది కాదు. ఆఫీసరు గారు వూళ్లో లేరు. ఆఫీసు బాధ్యత నామీద వుంది. నేను కూడా సెలవు పెడితే ఆయన కష్టపడతారు. వచ్చే ఏడు ఇద్దరం కలిసి వెళ్దాం. అలా వచ్చేటట్లు చెయ్యమని ఈ ఏటికి ప్రార్థించిరా" అన్నాడు సూర్యారావు. అంతే—

ఆమె మళ్ళీ తిరిగి రాలేదు.

సూర్యారావు ఆ పేటలోని వాళ్లను అడిగాడు. తమకు కనిపించలే దన్నారు. అతని దారుణమైన దుఃఖం చూసి వాళ్ళు భయపడ్డారు. అతడు పిచ్చి వాడుగా మారిపోయాడని అనుకున్నారు. నిజంగా అతడు గొప్పవాళ్ళ గంగవెర్రులెత్తి తిరిగింది మాత్రం నిజం.

ఆ పేటలోని కొందరు ఆమెను కాళ్ళ కేసినట్లు అతను విన్నాడు.

తరువాత అతను ఆత్మహత్య ప్రయత్నంలో వుండగా సమయానికి కమల వచ్చి రక్షించింది. అతను ఆత్మహత్య చేసుకుంటే నశించిపోతాడు. అతని శరీరంతోపాటే ఆ ప్రేమ కూడా నశిస్తుంది. ఆమె యెడల అతని ప్రేమ వుండాలంటే బ్రతికే వుండాలి. అందుకే అతను బ్రతికాడేమో!

ఆ సమయంలో కమల అతనివద్ద చాలాకాలం వుంది. ఆమె చేసిన సేవను అతను మరచిపోలేదు.

ఆమె అతనిని ప్రేమించినదని తెలిసికొని, సూర్యారావు జాలిపడ్డాడు. అగ్ని పర్వతాన్ని లోపల దాచుకొని బయటికి నవ్వే నేటి కాలపు నాగరికత విలువ ఎంత? అందుచేతనే అతను కల్ప్రొత్త జీవితం ప్రారంభించలేకపోయాడు.

అతనిలో నిరంతరావేదన కలుగుతుంది. గతాన్ని తలుచుకుంటే ఎన్నో మధుర స్మృతులు . . . వాటి వలన తనివి తీరని దుఃఖం! సముద్రం పొంగినట్లు గుండెను చీల్చుకొని వచ్చే బాధ! ఆ బాధతోనే వున్నది అతనికి కావలసినంత సుఖం!

★

"బాబాయ్, అమ్మ పిలుస్తుంది" అన్నాడు అతని హాస్టల్లో వున్న చిన్న సూర్యారావు!

సూర్యారావు కమలను చూసి నిర్ఘాంతపోయాడు. అతని హృదయం వ్యధతో కృంగిపోయింది.

పాపం! ఎంత త్వరగా ఆమెగాజులు రాలిపోయాయి! జీవితంలో అడుగు పెడుతూనే మాంగల్యాన్ని కోల్పోయింది.

కొంతసేపు నిశ్శబ్దంగా గడిచింది.

"మా వూరు వెళ్దాం రండి" అని ఆమె అన్నది.

"బాబాయ్, నీవు మాతో రావాలి" అని పట్టు బట్టాడు చిన్న సూర్యారావు.

సూర్యారావు కమల ఇంటికి దారి తీశాడు.

కమలకు వున్న ఆస్తి అంతా ఒక్క చిన్న సూర్యారావే! ఆమె కుమారుని పైకి తీసుకురావాలి. కనీసం అమాత్రం సహాయం చెయ్యగలిగితే, అదే ఆమె జీవితాని కొక వెలుగు బాట—ఒక పూల తోట—

ఆ రాత్రంతా సూర్యారావుకు నిద్ర పట్టలేదు. కమల కూడా తన బిడ్డను ఒళ్లో పెట్టుకుని పడుకుంది. కాని ఆమెకు తన భవిష్యత్తు ఒక గాఢాంధకారంగా కనుపించసాగింది.

సూర్యారావు తను ఉద్యోగం చేసి బ్యాంకులో వేసుకున్న 25 వేల రూపాయలు కనీసం పిల్ల వాగు కొరకైనా ఉపయోగపడితే తన బాధ్యత కొంత తగ్గిపోతుం దనుకున్నాడు.

అంతకంటే అతడు చెయ్యగలిగింది లేదేమో!

ఎడబాటు సహించలేని కమల మిత్రుడు నడిగా వచ్చాడు. రాత్రి అంతా నిట్టూర్పులు విడిచిన మదలి కమలం నవ్వుకుంది.

సూర్యారావు తన డబ్బును చిన్న సూర్యారావు శ్రేయస్సుకు ఉపయోగించాలని నిశ్చయించుకుని అక్కడనుండి బయలుదేరి వెళ్ళాడు.

# ప్రయాణంలో ప్రణయం

(10 వ పేజీ తరువాయి)

లేదు. కాని నేనే ఒక అవకాశం కల్పించుకుంటే. అవును ఏమయినానరే తన బ్యాగ్‌లోని "చిత్రసీమ"ను అందించాల్సిందే" ఒక నిశ్చయాని కొచ్చాడు శంకర్.

రానే వచ్చింది అవకాశం. ఆ అమ్మాయి "సినిమా రంగం" పుస్తకం చూసిన తరువాత మూయబోతూంది. శంకర్ రక్తం వుప్పొంగింది. ఇదే సమయం. తన దగ్గరవున్న "చిత్రసీమ" పుస్తకాన్ని ఆమెకు అందివ్వాలి. ధైర్యం చేశాడు. బ్యాగ్‌లోని పుస్తకం "చిత్రసీమ" బయటకు తీసి ఆ అమ్మాయికి చిరునవ్వుతో అందివ్వబోయాడు. తన ప్రక్క గూడు మీద ఎవరో పొడిచినట్లయింది. "రద్దీలో ఎవరి చెయ్యో తగిలివుంటుంది" అనుకుని మళ్ళీ ఆ పుస్తకాన్ని ఆమె దగ్గరకు తీసుకొచ్చి అందియ్యబోయాడు. ఆమె చిత్తరవైయింది. తన్ను తాను అరికట్టుకోలేకపోయాడు శంకర్. "ఏం! సిగ్గు పడతా వెందుకు? తీసుకో. నేను కొత్తవాళ్ళ అని ఆలోచిస్తున్నావా ఏం! తీసుకో" తీపిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు శంకర్. ఆ అమ్మాయి భయంతో వణికిపోయి మరీ వెనక్కుపోయింది.

అంతే! "ఫట్, ఫట్" మని రెండు చెంపలూ మ్రోగించి వదలి, నిశ్చేష్టుడై, ఎవరా తనను కొట్టింది అని ప్రక్కకు తిరిగాడు. మళ్ళీ "ఫట్" మని చెంపమీద నిమురుగా తగిలింది. శంకర్ కళ్ళు చికట్లు కమ్మాయి. ఎదురుగా చింత నిప్పులవంటి కళ్ళతో, యముడిలాగ కుంభోని వున్నాడు. ఆ తలగుడ్డవాడు. "ఓరి, వెధవా! పరాయి ఆడదానితో పరాచికాలాడతావుట్రా నువ్వు. నీ కాళ్ళు చీలుస్తాను ముందు" అని బాంబు బ్రద్దలయినట్లు అరచి శంకర్‌ను వొంచి వీపుమీద తన సత్తువకొద్దీ రెండు గుద్దులు గుద్దాడు ఆ తలగుడ్డవాడు. శంకర్‌కి నడుం విరిగిపోయినట్లయింది. "అయ్యో, బాబోయ్" అని కెవ్వున కేకవేశాడు. పెట్టెలో వాళ్ళంతా నుమిగూడారు అక్కడ. ఎవరో ఇద్దరు పుణ్యాత్ములు ఆ తలగుడ్డవాణ్ణి పట్టుకున్నారు. "వదలండి పీడ పని పట్టిస్తా" అంటున్నాడు తలగుడ్డ మనిషి. అప్పుడే రైలు ఒక స్టేషన్లో ఆగింది.

"హరి భగవంతుడా! నాపు తప్పి కన్ను లొట్టపోయింది." అనుకుంటూ క్రిందపడ్డ సంచిని, పంచెను వున్న ఉత్తరీయాన్ని తీసుకుని శంకర్ ఆ పెట్టెలోంచి బయటపడ్డాడు. లోపలనుంచి ఒకావిడ గొంతు వినపడ్డది. "ఓరి పీడ మదం మండా! ఆడ కూతురంటే అంత చులకనా! అందులో పెనిమిటి ప్రక్కన వుండగానేనా! తగిన శాస్తి అయింది ముదనష్టపు పీడకి"

"దేవుడా" అంటూ సెకండ్ క్లాసులో ఒక మూల నక్కి కూర్చున్నాడు శంకర్ చిక్కు మొహంతో.

"ఏమిటి! ఆ తలగుడ్డవాడు ఆ అమ్మాయి మొగు డన్నమాట. అయితే మరి, ఆ అమ్మాయి విసిరిన చిరునవ్వులన్నీ వాడిని చూసే అన్నమాట! మరి ఆ అమ్మాయి తనవంక చూసిన చూపుల కర్థమేమిటి? అందుకనేగా తను ధైర్యంచేసి పుస్తకం అందివ్వబోయింది. అమ్మాయి మరి ఎందుకు వణికిపోయింది భయంతో?" వేగంగా పని చెయ్యడం మొదలెట్టింది శంకర్ బుర్ర. "ఆ! అర్థమయింది. ఇంతకీ ఈ అనర్థానికి కారణం ఆ అమ్మాయి మెల్ల కళ్ళు. అసలు ఆ అమ్మాయి చూపులూ, చిరునవ్వులూ ఆ తలగుడ్డవానివైపే అన్నమాట. ఎంత ఆపోహ పడ్డాను. హరి దేవుడా" అర్థం చేసుకున్నాడు.

హడావుడిలో తన రెండు పుస్తకాలు వదిలేశాడు ఆ పెట్టెలో. "పోతే పోయినయ్ లే, బ్రతికివుంటే బంగారు పుస్తకాలు అనవచ్చు" అని సమాధాన పడ్డాడు.

ఆ దృశ్యం, ఆ భయానక దృశ్యం శంకర్ కళ్ళకు కన్పించింది. పుస్తకం అందివ్వబోవటమూ, ఆ అమ్మాయి భయంతో వెనక్కుపోవడం, వాడు, వాడే ఆ తలగుడ్డవాడు తన వళ్ళు హూనం చేయడం, "అబ్బా" అని గట్టిగా కళ్ళు మూసుకున్నాడు హీరో శంకర్.

రైలు "కూ" అని కూసి మళ్ళీ బర్వుగా బయలుదేరింది.